పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

- సమర్థవంతంగా అమలు చేయాలి
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 1 : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్‌ను సమర్థవంతంగా అమలుచేసి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ధరణి నూతన మార్గదర్శకాలపై ఆర్డీవోలు, తాసీల్దార్లతో సమావేశమైన కలెక్టర్ జిల్లాలో ధరణి సమస్యలపై ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం శుక్రవారం నుంచి మండలస్థాయిలో నిర్వహించే స్పెషల్‌డ్రైవ్‌ను తాసీల్దార్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల్లో 2,448 ఫిర్యాదులు ధరణి సమస్యలపై తమ దృష్టికి వచ్చాయని, వీటన్నింటికి పరిష్కారం లభించేదిశగా అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నేటి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు ప్రతి మండలంలో ధరణి సమస్యలపై తాసీల్దార్ కార్యాలయంలో ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదు చేసిన వాటి వివరాలను సంబంధించి తాసీల్దార్ కార్యాలయంలో తమ ఫిర్యాదులను సమీక్షించుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలను కోరారు. గ్రీవెన్స్ ఫిర్యాదుల విషయమై 2,323 ఉన్నాయన్నాని, వివిధ దరఖాస్తులను ఒకే ఖాతాగా చేయడానికి 125 ఫిర్యాదులు అందాయన్నారు. సమావేశంలో ధరణి నూతన మార్గదర్శకాల సమస్యల పరిష్కారంపై తాసీల్దార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం వివిధ దశలుగా ఉంటుందని తాసీల్దార్, ఆర్డీవోస్థాయి, కలెక్టర్ స్థాయిలో సీసీఎల్‌ఏ పరిధిలో దరఖాస్తుల పరిష్కారం ఉంటుందని, ముఖ్యంగా తాసీల్దార్ స్థాయిలోనే ఎక్కువ సమస్యలకు సంబంధించిన పరిష్కారాలు తీసుకోవాలని కోరారు. ప్రతి తాసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని, బృందాల్లో డిప్యుటీ తాసీల్దార్, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్, సర్వేయర్, తమకు అందుబాటులో ఉన్నరెవెన్యూ సిబ్బందిని సమన్వయం చేసుకొని పంచాయతీల వారీగా భూ ఫిర్యాదులు పరిష్కరించాలని, అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తాసిల్దార్ స్థాయిలోనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూర్చాలి

- సీఎస్ శాంతికుమారి

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 1 : అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధిచేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరికీ ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాల్లో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, సీపీలు, ఎ స్పీలతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేక పోయిన అర్హులైన వారితో పాటు దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చే యని వారికోసం ప్రజాపాలన సేవాకేంద్రాల నుయుద్ధ ప్రాతిపాదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైనా పలు మండలాల్లో, ఎంపిడివో కార్యాలయాలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాదిపాదికన పని చేసే అవకాశాలు ఉన్నందున ఇంటర్‌నెట్ సదుపాయంతో కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ డాటాఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలన్నారు. వచ్చే సోమవారం నాటికీ అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పని తీరు ప్రారంభం కావాలన్నారు. ప్రతిరోజూ కార్యాలయ పని దినాలలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సేవా కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. సమావేశంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ నరేశ్ బాబులు ఉన్నారు.

గ్రామీణ వైద్యులు బాధ్యతగా పని చేయాలి

గృహజ్యోతిప థకాన్ని ప్రారంభించిమా ట్లాడుతున్నఎమ్మెల్యేవం శీకృష్ణ

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, మార్చి 1 : పల్లెల్లో వైద్యసేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు బాధ్యతగా పని చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేటలోని రెడ్డిభవనంలో గ్రామీణ వైద్యులు సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా నిజాయితీగా సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుంచి శిక్షణ తరగతులు, సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ తారాసింగ్, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోవర్ధన్‌రెడి, వైద్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

అచ్చంపేట, మార్చి 1 : ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. తెల్లరేషన్‌కార్డు ఉన్నవారందరికీ నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నదన్నారు. ఆరుగ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగింటిని అమలు చేశామని, త్వరలోనే మిగిలినవి అమలు చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు రాజేందర్, మల్లేశ్, రామనాథం, సుశీల, కౌన్సిలర్లు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌పై యువత అవగాహన కలిగిఉండాలి

- కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు

కల్వకుర్తి, మార్చి 1 : ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియ, పార్లమెంట్‌లపై యువత కచ్చితంగా అవగాహన పెంచుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో నెహ్రూ యువకేంద్రం, వివేకానంద సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు పార్లమెంట్ ఒక దేవాలయం అని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ పార్లమెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన శాఖాధికారి కోటానాయక్, ప్రిన్సిపాల్ శర్వాణి, శివకుమార్, చింటూ, అధ్యాపకులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, మార్చి 1 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మదన్మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు వేసే విధానం(మాక్ పోలింగ్) పై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త రాధ, గోపాల్, చంద్రయ్య పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 1 : ఎన్నికల అవగాహన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించినట్లు డీఆర్‌డీవో చిన్న ఓబులేసు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎలక్షన్ డీటీ కిరణ్, ప్రిన్సిపాల్ మధుసూదనశర్మ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

మూతపడినమ రుగుదొడ్లు

కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మూతపడినమ రుగుదొడ్లు

- ఇబ్బందులుపడుతున్న ప్రయాణికులు

కొల్లాపూర్,మార్చి 1: కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం నిర్మించిన ఉచిత మరుగుదొడ్లు గురువారం రాత్రి నుంచి మూతపడ్డాయి. మరుగుదొడ్లకు నీటిని పంపింగ్ చేసే బోరు మోటార్ కాలిపోవడంతో మూతపడ్డాయి. మరుగుదొడ్ల గదుల గేట్లకు అట్టముక్కపై కరెంట్ మోటార్ కాలిపోయిందని రాసి ఉంచారు. రాత్రి కాలిపోయిన బోర్ మోటార్‌ను రిపేరు చేసేందుకు ఆ పక్కనే వర్క్ షాపు ఉన్నా రిపేరు చేయించలేదు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరుగుదొడ్ల నిర్వహణ కాంట్రాక్టర్ తనకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అలాగే పక్కనే ఉన్న మూత్రశాలల్లో సైతం పరిశుభ్రత లోపించడంతో దుర్వాసన వెదజల్లుతున్నది. చాలా కాలంగా ఇలాగే కొనసాగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

పెంట్లవెల్లి, మార్చి 1 : గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేదలందరికీ ప్రభుత్వమే ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షు డు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం సీపీఎం మం డల కార్యదర్శి కురుమయ్య అధ్యక్షతన ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రం తోపాటు, ఎం గంపల్లితండా, శింగవరం, గోప్లాపురం, జటప్రోల్, కొండూరు, మంచాలకట్ట, మల్లేశ్వరంలోప్రభుత్వ స్థలంలో అర్హత ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాలను పంపిణీ చేసి రూ.10 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతు, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

వంగూరు, మార్చి 1 : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ 24 గంటలు ప్రజల యోగ క్షేమాలు చూసుకునే ఆశల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడటం తగదన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శివరాములు పాల్గొన్నారు.

నేషనల్ పంచాయత్ అవార్డ్‌పై సమావేశం

తిమ్మాజిపేట, మార్చి 1 : మండల కేంద్రంలో నేషనల్ పంచాయత్ అవార్డ్‌పై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామాల్లో 9 రకాల అంశాలను నమోదు చేయడంపై కార్యదర్శులు,అంగన్‌వాడీలు అధికారులకు వివరించారు. ప్రతిఒక్కరూ గ్రామాల్లో అంశాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో బ్రహ్మచారి, ఎంఈవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

తిమ్మాజిపేట, మార్చి 1 : మహిళను కారు ఢీ కొని తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన నిర్మల చర్చి సమీపంలో రోడ్డు దాటుతుండగా నాగర్‌కర్నూల్ వైపు వెళ్తున్న కారు ఆమెను ఢీ కొనడంతో తీవ్రగాయాలయ్యాయన్నారు. వెంటనే మహిళను మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు.

అచ్చంపేట ఆర్డీవోగా మాధవి

అచ్చంపేట, మార్చి 1: అచ్చంపేట నూతన ఆర్డీవోగా మాధవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది మాధవికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఆర్డీవోగా ఉన్న సుబ్రహ్మణ్యం నల్లగొండకు బదిలీ కాగా హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు మాధవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

బల్మూరు, మార్చి 1 : హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఉదయం వేళ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అనంతవరం, బల్మూరు, కొండనాగుల, నర్సాయపల్లి, అంబగిరి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఉదయం 4గంటలకు అచ్చంపేట డిపో బస్సు ఈ గ్రామాలతోపాటు లింగాల మండలం మీదుగా హైదరాబాద్‌కు వెళ్తుందన్నారు. ఉదయం 5నుంచి 6గంటల సమయంలో లింగాల నుంచి బల్మూరు మండలంలోని గ్రామాలమీదుగా అచ్చంపేట వయా హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

పెంట్లవెల్లి, మార్చి 1 : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. పెబ్బేరు–కొల్లాపూర్ ప్రధాన రహదారిపై శుక్రవారం వాహనాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పోలీస్ నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధించిన కాగితాలను తమ వద్దే ఉంచుకోవాలన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది రాజన్‌గౌడ్, శ్రీనివాసులు ఉన్నారు.

కాంగ్రెస్‌దిఆ ర్భాటమే

- రాజ్యాంగ విలువలకు బీజేపీ తూట్లు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి రూరల్, మార్చి 1 : రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు ప్రచారాలు.. ఆర్భాటాలపైన ఉన్న మక్కువ ప్రజాపాలన, ప్రజా సంక్షేమంపైన లేదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పరిణయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపై చిత్తలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 11వేల ఉగ్యోగాలతో మెగా డీఎస్సీ అనడం సరైంది కాదని, రాష్ట్ర వ్యాప్తంగా బీఈడీ పూర్తైన వారు దాదాపుగా ఐదు లక్షల వరకు ఉంటారని వారందరికీ ఉద్యోగాలు కల్పించాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఉపాధ్యాయుల నియామకంపైన పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాపాలన పేరుతో రేవంత్ సర్కారు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పీడిస్తోందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, ఆంజనేయులు, కేశవరావు, విజయ్, చందు, నాగన్న, వెంకటయ్య, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన

అన్నప్రాపనకా ర్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, మార్చి 1 : పట్టణంలో సుభాష్‌నగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. చిన్నారులకు అంగన్‌వాడీల్లో బలవర్ధకమైన ఆహారం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షాహెద్, అంగన్‌వాడీ టీచర్ అలివేలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థిని వేధించిన కీచకుడికి దేహశుద్ధి

తిమ్మాజిపేట, మార్చి 1 : మండల కేంద్రంలో ఓ విద్యార్థిని లైంగికంగా వేధించిన కీచకుడికి దేహశుద్ధి చేసిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఓ వ్యక్తి నాన్‌టీచింగ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని మానసికంగా, లైంగికంగా వేధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో ఆ విద్యార్థిని భయంతో పాఠశాలకు వెళ్లడం మానేసింది. దీంతో పాఠశాలకు ఎందుకుపోవడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నించగా, పాఠశాలలో జరిగిన విషయాన్ని తెలిపింది. దీంతో పాఠశాలకు వెళ్లి కీచకుడికి దేహశుద్ధి చేశారు. వేరేపాఠశాలకు వెళ్లాలని హెచ్ఎం కి విద్యార్థి తల్లిదండ్రులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో హెచ్ఎం జిల్లా విద్యాధికారికి సరెండర్ చేస్తామని విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠ

సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్నవాస వీక్లబ్ బృందం

కల్వకుర్తి, మార్చి 1 : పట్టణంలోని శిశు మందిర్ విద్యాలయంలో శుక్రవారం సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శిశుమందిర్ పాఠశాల ఆవరణలో రూ.2.50 లక్షలు వెచ్చించి ప్రతిష్ఠించారు. విద్యాలయంలో సరస్వతీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం అభినందనీయమని వాసవీక్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శిశుమందిర్ పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రెడ్డి, వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ రమేశ్‌బాబు, సభ్యులు శ్రీనివాసులు, కల్వ మనోహర్, హరికృష్ణ, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం

అచ్చంపేట రూరల్, మార్చి 1 : మండలంలోని సింగారంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సామూహిక నవగ్రహా, ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ హోమాలు, ధాన్యాధివాసం, దీక్ష హోమం, మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. గురువారం గ్రామోత్సవం, జలాధివాసం, శనివారం ఆంజనేయస్వామి ఆలయ యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, అన్న సంతర్పణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కంసానిపల్లి పాఠశాలలోస్వ పరిపాలనవేడు కలు

ఉప్పునుంతల, మార్చి 1 : మండలంలోని కంసానిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా మహాసభలు

గోడ పత్రికలను విడుదల చేస్తున్న కవులు, రచయితలు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 1 : అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా మహాసభలు ఈ నెల 3న జిల్లా కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ సమావేశపు హాల్లో నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్, సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటిలు తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మహాసభల గోడ పత్రికలను కవులు, రచయితలు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జాతీయ నాయకులు నారాయణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కవులు, రచయితలు సుబ్బయ్య, వహీద్‌ఖాన్, కాశన్న, విజయ, క్రాంతి, మంజుల, మోహన్‌లు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోసం చేసేందుకే.. ఎంపీ రాములు బీజేపీలోకి

- మాదిగ హక్కుల దండోరా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్

అచ్చంపేట, మార్చి 1 : 30ఏండ్ల పాటు రాజకీయ పదవులు అనుభవించిన ఎంపీ రాములు ఏనాడు ఎస్సీ వర్గీకరణ గురించి పట్టించుకోలేదని మాదిగ హక్కుల దం డోరా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌మాదిక ప్రకటనలో పేర్కొన్నారు. మరోసారి మాదిగలను మోసం చేసేందుకు బీజేపీలో చేరిన ఎంపీ రాములు వల్ల ఒరిగిందేమి లేదన్నారు. వర్గీకరణ కోసం బీజేపీలో చేరానని చెబుతున్న రాములు తన కుమారుడి ని ఎంపీగా పోటీ చేయించేందుకు బీజేపీలో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఎంపీగా ఉన్న ఆయన ఏనాడైనా మాదిగల గురించి ఆలోచించారా? అంటూ ప్రశ్నించారు. మాదిగలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

PUBLIC NOTICE

My client Satturi Sugunamma W/o Jangaiah, aged: 58 years, Occu: Farmer, R/o. Bollampally village of Veldanda Mandal, Nagarkurnool Dist, Telangana State have lost her Land in Sy.No. 205/Vu, an extent of Ac.2-01 Gts, vide Katha No. 718, having Title cum Pass Book No.T03200050495, Situated at Bollampally village shivar of Veldanda Mandal, Nagarkurnool Dist. Telangana State Original Registered Sale Deed vide Document No. 1649/2006 at Veldanda village & Mandal on 19-02-2024 while attending her Loan work at SBI Veldanda Branch, if any body have seen, found or traced out the above Registered Sale Deed vide Document No. 1649/2006 the same may be informed below numbers, the informed person will be suitably rewarded.

J. SHANKARAIAH
Advocate / Notary
Kalwakurthy Town & Mandal
Nagarkurnool Dist. TS
Cell No. 9394825107, 9110311077

మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం

- అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 1 : మహిళలు, యువతులు, బాలికలకు ఆకతాయిల వలన గాని మరే విధమైన వేధింపుల వలన గాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2024 ఫిబ్రవరి నెలలో షీటీమ్స్‌కి మొత్తం 14 పిటిషన్‌లు రాగా అందులో 8 ఎఫ్ఐఆర్‌లు, రెండు పెట్టి కేసులు, ఐదు కౌన్సెలింగ్‌లు చేయడం జరిగిందని, అలాగే 15 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

యువత ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

వెల్దండ, మార్చి 1 : యువత ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా సొంత ప్రతిభతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గీత మెడికల్ స్టోర్‌ను ఆయన ప్రారంభించారు. సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య, రాము, గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లాజిగౌడ్, ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్ ఉన్నారు.

సోషల్ ఆడిట్‌లో పెండింగ్ పేరాలను పూర్తి చేయాలి

వెల్దండ, మార్చి 1 : ఉపాధిహామీ సోషల్ ఆడిట్లో పెండింగ్ పేరాలను, ప్రాసెస్ వాయిలేషన్, 2018–24 గ్రీవెన్స్‌కు సంబంధించిన వాటిని వెంటనే పూర్తి చేయాలని జిల్లా అంబుడ్స్‌పర్సన్ నల్ల జంగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డితో కలిసి సోషల్‌ఆడిట్‌పై ఏపీవో, ఈసీ, టీఏలతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్‌గౌడ్, టీఏలు రాజ్‌కుమార్ లక్ష్మీదేవి ఉన్నారు.

పరీక్షాప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, మార్చి 1 : మండలంలోని తర్నికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు శుక్రవారం సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో పరీక్షాప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

అమ్రాబాద్, మార్చి 1 : మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పదర ఎస్సై రాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మద్యం తాగి వాహనాలు నడు పుతూ పట్టుబడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కల్వకుర్తి రూరల్, మార్చి 1 : పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం రెండోపరీక్ష ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు ఏడు కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైఆర్ఎం, ఎంజేపీ కల్వకుర్తి, ఎంజేపీ ఊర్కొండ, కృష్ణవేణి, న్యూఎరా కళాశాలల్లో 1,584 మంది విద్యార్థులకుగానూ 92 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1,493 మంది హాజరైనట్లు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాశారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

బిజినేపల్లి, మార్చి 1 : రైతులు పంటలు సాగుచేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని రావేప్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం విద్యార్థులు శుక్రవారం మంగనూర్‌లో రైతుల పొలాల్లో భూసార పరీక్షలు ఎలా చేసుకోవాలనే అంశంపై వివరించారు. భూసార పరీక్షలు చేయించుకొని ఫలితాలను బట్టి పంట సాగు చేసుకుంటే మంచి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో నిహారిక, వైష్ణవి, నివేదిక, ప్రణయ పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి

తాడూరు, మార్చి 1 : విద్యార్థులు పట్టుదలతో చదవాలని హెచ్ఎం అనిల్‌కుమార్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పీఎస్ హెచ్‌సీ పాఠశాలలోని విద్యార్థులకు క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

నేడు వీర బ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 1 : కందనూలు సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సీతారామ స్వామి ఆలయ ప్రాంగణంలోని విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర పద్యనాటక ప్రదర్శన ఉంటుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, మురళీధర్‌రావులు ప్రకటనలో తెలిపారు.

నూతన భవనంలోకి 'సింగిల్ విండో'

ఉప్పునుంతల, మార్చి 1 : ఉప్పునుంతల సింగిల్‌విండో కార్యాలయాన్ని శుక్రవారం నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ భూపాల్‌రావు అధ్యక్షతన పాలకవర్గం సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథరావు, సూపరింటెండెంట్ మధురావు పాల్గొన్నారు.

గ్రామాల్లో అసంపూర్తి పనులను పూర్తిచేయాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 1: గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని ఎంపీడీవో నాగేంద్రం అ న్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కా ర్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శి నాగశేషి, ఉన్నారు.